నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు







## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా

# కృషి చేయాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

**రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు** అందేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మండల,పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను


మిగతా 2లో..


## ఎమ్మెల్యే మేఘారెడ్డి



# ప్రజల్లో ఉన్నారా?

- రాష్ట్రంలో 28 మంది ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం అసంతృప్తి
- వనపర్తి ఎమ్మెల్యే ఏ స్థానంలో ఉన్నాడనే చర్చ
- ప్రజలకు చేరువైనట్లు కాంగ్రెస్ వర్గాల విశ్వాసం
- భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మరికొన్ని వర్గాలు


మెయిన్ పేజీలో..


## మేరమ్మ దేవస్థానం నిర్మాణానికి

# రూ.5లక్షలు మంజూరు

### నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 10:

**పదర మండలం జ్యోతి నాయక్ తండాలో** గ్రామస్తులు అందరూ కలిసి వారి కుల దైవమైన మైరమ్మ అమ్మవారి దేవస్థాన నిర్మాణంలో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సొంత నిధుల నుండి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి మైరమ్మ దేవస్థానం నిర్మాణం కోసం మేరమ్మ దేవస్థానం నిర్మాణ కమిటీ చైర్మన్ రాత్లావత్ భరత్ ప్రధాన కార్యదర్శి దగ్నానాయక్ మేరమ్మ దేవస్థానం నిర్మాణ కమిటీ సభ్యులు అదేవిధంగా గ్రామస్తులు అందరి సమక్షంలో రూ.5లక్షల ప్రోసెడింగ్ ఇవ్వడం


మిగతా 2లో..








## ప్రభుత్వ పథకాలు అర్హులకు
# అందేవిధంగా కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.







## మేరమ్మ దేవస్థానం నిర్మాణానికి
# రూ.5లక్షలు మంజూరు

(మొదటిపేజీ తరువాయి..)

జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ జ్యోతి నాయక్ తండలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి వచ్చిన ఎమ్మటే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా జ్యోతి నాయక్ తండ మేరమ్మ దేవస్థానం నిర్మాణ కమిటీ మరియు గ్రామస్తులందరూ వారి గ్రామంలో నిర్మిస్తున్న దేవస్థానం కోసం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ 5 లక్షల రూపాయలు ఇవ్వడంతో ఎమ్మెల్యే వంశీకృష్ణకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నాయకండ గ్రామ పెద్దలు గుండియా నాయక్, దేవుల నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్,రాము నాయక్, జ్యోతి నాయక్, సాయి రాథోడ్, అనిల్ రాథోడ్, రాములు,నరేష్ నాయక్, కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.









### ప్రభుత్వ కళాశాలలు, మున్సిపాలిటీలో
# ఆకస్మిక తనిఖీలు

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

నేటి పోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు-జనవరి 10:

పెద్ద వంగర, తొర్రూరు మున్సిపాలిటీలో విస్తృతంగా తనిఖీ నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు) వసతి గృహం, కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్)లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహాలు, కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పాఠశాలు, వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు ప్రిన్సిపల్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఆధ్యాత్మిక సాహితి క్రీడాల పట్ల సామాజిక బాధ్యత కలిగి ఉండాలి





## బినేటి యువతలో గ్రామీణ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

## యువ ఎమ్మెల్యే యశస్విని

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

బిమండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో నిర్వహించిన కబడ్డీ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొని,క్రీడాలను ప్రారంభించి క్రీడాకాలకు శు భాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని- రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు. మొదటి ఆటలో క్రీడాకారులతో పాటు కబడ్డీ ఆట ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారుబి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలిపారు సాంప్రదాయ క్రీడా ఆయన కబడ్డీ నిర్వహించడం సంతోషదాయకమని, నేటి యువతలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు, ఆధ్యాత్మిక సాహితి క్రీడల పట్ల అందరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,ప్రాధనోపాధ్యాయులు కృష్ణా మూర్తి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, తాజా మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మరియు మండల ముఖ్య నాయకులు,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి , మాందాటి సుదర్శన్ రెడ్డి,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్,మండల ముఖ్య నాయకులు,మాచర్ల ప్రభాకర్,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి, కోతి వీరన్న, గార బిక్షపతి,ఉల్లెంగుల యాదగిరి, మల్యాల నరసింహమూర్తి, ఎండి ఉస్మాన్,ఎస్కే రఫీ,చిట్యాల వెంకన్న,దేదావత్ రామ,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఫెరోజ్,మండల యూత్ నాయకులు :- గిరిగాని వేణు, ఎనాగందుల సంతోష్,అశోక్, బక్కతట్ల శేఖర్, గుగులోతు నరేందర్,నగేష్,కమలాకర్ నాగరాజు,క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ ఫెస్టివల్ లో తొర్రూరు విద్యార్థుల ప్రతిభ

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 10

కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలో వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సాంస్కృతిక పోటీలు, ముగ్గుల పోటీలు, క్విజ్, పేపర్ ప్రజెంటేషన్ తదితర పోటీల్లో తొర్రూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. రంగోలి పోటీలో దీక్షిత ప్రథమ బహుమతి సాధించింది. నృత్య ప్రదర్శనలో అమ్ములు ప్రత్యేక బహుమతి సాధించింది. వాలంటీర్ గా సేవలందించిన లావణ్యను నిర్వాహకులు అభినందించి బహుమతులు అందజేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు యువజనోత్సవాల్లో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభ నైపుణ్యాలు బయటికి వస్తాయని తెలిపారు. విద్యతో పాటు ఇతర నైపుణ్యాలపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, అన్నపూర్ణ, మల్లయ్య, నరసయ్య , అనిత, శివరామకృష్ణ , రామ్ బ్రహ్మాచారి , రాజేష్ , రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 10



అనంతరం గ్రామం ప్రాథమిక పాఠశాల నందు ముందస్తు భోగి సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పసునూరు విజయకుమార్ మాట్లాడుతూ భోగి సంక్రాంతి పండుగ వెలుగుల నింపాలని. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని. మా పాఠశాల జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న, కొన్ని వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం. కానీ మా పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చదువుకు ఆటంకం ఏర్పడకుండా మా పాఠశాల పిల్లలకు ఉన్నదానితోనే చదువు చెబుతూ వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దుతున్నాను. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, మకర పండగలను అంగరంగ వైభవంగా పురస్కరించుకొని ఈరోజు మా పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులు గాలిపటాలు ఎగరవేస్తూ, అమ్మాయిలు ముగ్గుల పోటీలలో పాల్గొని మొదటి బహుమతి సంకీర్తన-పూజిత బృందం గెలుపొందారు. ఈ బహుమతులను జనవరి 26 తారీకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా మా పాఠశాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు అనంతరం గ్రామ యువకులు అందిస్తామని హామీ ఇచ్చారు వారికి ధన్యవాదాలు. ముగ్గుల పోటీలు కార్యక్రమంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, విద్యార్థిని విద్యార్థులకు అట పాటలతో, పిల్లలకు బొమ్మలు గీయించి, పిల్లలతో చక్కగా చివరి రోజు సంక్రాంతి పండుగ పొందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ, గాలిపటం ఎగిరే వేసే కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసునూరు విజయకుమార్, శ్రీనివాసరావు, రాజేందర్, సురేష్, అనుష, రమ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.




## జిల్లా సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశం కౌడిపల్లి మండల అధ్యక్షునిగా కాజీపేట రాకేష్

నేటి ఫోకస్ న్యూస్ ( కౌడిపల్లి ) జనవరి 10

మెదక్ జిల్లా ఎన్నికల కార్యాలయంలో బిజెపి నేతలు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాజిల్లా అధ్యక్షుడైన గడ్డం శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్. ఎన్నికల ఇంచార్జ్ చంద్రయ్య. తదుపరి ఇతర ముఖ్య అతిధులు రావడం జరిగింది. ఈ సమావేశంలో మరోసారి కౌడిపల్లి మండల్ అధ్యక్షునిగా కాజిపేట రాకేష్ వెల్మకన్య ఎంచుకోవడం జరిగింది. మరియు కౌడిపల్లి మండల్ తిమ్మాపూర్ గ్రామస్తుడైన వీరుడి మైపాల్ ను జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించారు.

# మరో ఏడాది పాటు బోర్డు నామినేటెడ్ పోస్ట్ పొడగింపు

## రామకృష్ణను సన్మానించిన బీజేపీ నాయకులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 10:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మరో ఏడాది పాటు నామినేటెడ్ మెంబర్ గా జన్యువుల రామకృష్ణ ను నియమించిన కేంద్ర సర్కార్. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు, పూర్వ బీజేపీ వార్డు అధ్యక్షులు, నూతన వార్డు అధ్యక్షులు రామకృష్ణ ను కలిసి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం గల పార్టీ అని, పార్టీ కోసం పనిచేసే ప్రతి వ్యక్తికి గుర్తిస్తుందని అన్నారు. కంటోన్మెంట్ లోని పూర్వ బీజేపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తల కృషితో కంటోన్మెంట్ ను అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, అందుకు తగిన గుర్తింపుగా తిరిగి మరో అవకాశాన్ని అందించారని, ఈ పదవి



తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. కంటోన్మెంట్ అభివృద్ధికి, కంటోన్మెంట్ ప్రజల సేవకై తనకు మరో అవకాశం లభించిందని ఈ పదవి, కంటోన్మెంట్ ప్రజల సహకారం, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తల ఆశీర్వాదం వల్ల లభించిందని పేర్కొన్నారు. ప్రజల మధ్యలో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీ.ఎన్ శ్రీనివాస్, బిజెపి శంకర్, జైపాల్ రాకేష్, అశోక్, రజమల్లేష్, అజయ్ గౌడ్, కిరణ్ కుమార్, విజయ్, నాగభూషణం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.